# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

శనివారం 28 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 28, 2023

KARIMNAGAR

పేజీలు : 16
PAGES





సిరిసిల్ల: యువ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్

## కులం, మతం కాదు..
# గుణం చూసి ఓటేయండి

**మాకన్నింటికీ రాముడన్నే ఉన్నాడని చెప్పండి**

- ఎన్నికల వేళ ఆగంకావద్దు.. ఆలోచించి ఓటేయండి
- రానున్న 30రోజుల్లో సైనికుల్లా పనిచేయండి
- అభివృద్ధిని సోషల్ మీడియాలో ప్రచారం చేయండి
- సిరిసిల్లతోనే నాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు
- మీ రుణం తీర్చుకునే బాధ్యత మరోసారి ఇవ్వండి
- సిరిసిల్ల పట్టణ యువ ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్

..2లో



## రైతన్నను ఆగం చేసిన కాంగ్రెస్..
# అండగా బీఆర్ఎస్




..మధ్యపేజీలో

- స్వరాష్ట్రంలో బాసటగా ముఖ్యమంత్రి కేసీఆర్
- 24గంటల కరెంట్, సాగునీటితో పండుగలా ఎవుసం
- రైతుబంధుతో తొలిగిన పెట్టుబడి ఇబ్బందులు
- నాడు చనిపోతే ₹1.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికే ముప్పతిప్పలు
- నేడు ఇంటికే వస్తున్న ₹5 లక్షల బీమా
- జీర్ణించుకోలేకపోతున్న హస్తం పార్టీ
- నాటి నుంచి నేటి వరకు అన్నదాతలపై అక్కసు
- సమైక్య రాష్ట్రంలో కరెంటు, సాగునీరు ఇవ్వలేక చేతులెత్తేసిన దుస్థితి
- వేలాది మంది ఆత్మహత్యలకు కారణం • తాజాగా ఎన్నికల వేళ రైతులపై మళ్లీ కుట్రలు
- ఫిర్యాదులతో బయపడుతున్న కుటిలబుద్ధి • భగ్గుమంటున్న రైతులు

సమైక్య రాష్ట్రంలో 58 ఏండ్ల పాటు పాలించిన కాంగ్రెస్, టీడీపీ రైతన్నను దగా చేశాయి. వ్యవసాయం కుదేలైనా.. రైతన్న అప్పులపాలై ఆత్మహత్యల బాటపట్టినా చోద్యం చూశాయి. అందులో హస్తం పార్టీ అయితే ఏకంగా అన్నదాతల జీవితాలతో చెలగాటమాడింది. 49 ఏండ్ల పాటు పాలించినా కనీస భరోసా ఇవ్వలేకపోయింది. నాడే కాదు, నేడు కూడా అదే తీరుతో ముందుకెళ్తున్నది. ఎన్నికల వేళ రైతుల ప్రయోజనాలకు అడ్డుపుల్లలు వేస్తూ, రైతు వ్యతిరేకి అని మరోసారి నిరూపించుకుంటున్నది. కొద్దిరోజుల క్రితం 24 గంటల కరెంటు ఇవ్వడం వృథా.. మూడు గంటలే సరిపోతుందంటూ స్వయంగా టీపీసీసీ అధ్యక్షుడు రేంవత్‌రెడ్డి మాట్లాడిన విషయం తెలిసిందే. దీనిపై అన్నదాత కోపాగ్ని చల్లారక ముందే.. అదే పార్టీ మరో కుట్రకు తెరలేపింది. రైతుబంధును ఆపాలని ఏకంగా కేంద్ర ఎన్నికల సంఘానికి ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే లేఖ రాసి, హస్తం పార్టీ నిజస్వరూపాన్ని బయటపెట్టారు. రెండు రోజులుగా రైతుల్లో ఆగ్రహం పెల్లుబికుతుండగా, ఇదే పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి 'రైతుబంధు దుబారా ఖర్చు' అంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఒకరి తర్వాత మరొకరు కాంగ్రెస్ అసలు రంగును బయటపెడుతుండగా, కర్షకలోకం భగ్గుమంటున్నది.

**- కరీంనగర్, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

### ఒకప్పుడు జనరేటర్‌తో నీళ్లు పెట్టుకున్నం..



పదేండ్ల కింద మా ఊళ్లె నీళ్లు లేక ఏసిన పంటలు ఎండిపోతుంటే ఒక్కొక్క మడికి ట్యాంకర్ తెచ్చి పారిచ్చుకునెటోళ్లం. అప్పుడు 800 నుంచి 900 ఫీట్లు బోరేసినా నీళ్లు రాకపోయేది. పంటలు పండుతయన్న ఆశ లేకుండేది. తెలంగాణ వచ్చినంక కేసీఆర్ సారు కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడంతో మా ఊరికి గోదావరి నీళ్లచ్చినయ్. ఇప్పుడు రెండు పంటలు పుష్కలంగా పండించుకుంటన్నం. పదేండ్ల కింద ఒక్క ఎకురం ఏస్తమంటెనే భయమయ్యేది. అసోంటిది ఇప్పుడు ఐదెకరాలకు మీద వరి ఏస్తున్న. ఊళ్లెనే వడ్లు అమ్ముకుంటన్న. కాంగ్రెస్ పాలనల గిట్లుండెనా.. కరెంటు సంగతి దేవుడెరుగు.. అసలు మాకు నీళ్లే ఉండకపోయేవి. ఇపుడు మా ఒక్క ఊళ్లెనే గాదు మా చుట్టుపక్కల ఊళ్లకు సుతం కాలువలు వచ్చినయ్. బోరు మొత్తానికే ఎత్తేసిన. కాలువ నీళ్లతోనే పొలాలు పారిచ్చుకుంటన్న. యాసంగికి ఎకరానికి 50 వేల లాభమస్తంది. అప్పులన్నీ తీరినయ్. కేసీఆర్ దయతోని ఇల్లు మంచిగ గడుస్తంది.

**- పెసరి రాజేశం, రైతు, ముల్కనూరు(చిగురుమామిడి)**



జమ్మికుంట: పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి, హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి

## మన గెలుపును ఏ శక్తీ అడ్డుకోలేదు

- మెజార్టీ కోసమే పోటీ పడాలి • హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ ఖాయం
- హుజూరాబాద్‌లో గులాబీ జెండా ఎగరాలి • బీఆర్ఎస్ హుజూరాబాద్ నియోజకవర్గ ప్రచార ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి• 30 రోజులు పనిచేయండి..
- ఐదేళ్లు మీ కోసం పనిచేస్తా : ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

..3లో

## అభివృద్ధిని చూసి ఆదరించండి

- బీఆర్ఎస్ సర్కారుతోనే అన్ని వర్గాలకు న్యాయం
- కారు గుర్తుకు ఓటేస్తేనే ప్రగతి పరుగులు
- హుస్నాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్

.. 6లో



సైదాపూర్: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు మాడ వజ్రమ్మ



తిమ్మాపూర్ రూరల్: రేణికుంటలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయిని సన్మానిస్తున్న నాయకులు

## కాంగ్రెస్‌ను నమ్మితే ఆగమైతం

• అభివృద్ధి చేశా.. మరోసారి ఆశీర్వదించండి • బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సంక్షేమం • మానకొండూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

.. 12లో



గంగాధర: వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవి శంకర్

## అన్నంపెట్టే బీఆర్ఎస్సా..? సున్నం పెట్టే కాంగ్రెస్సా..?

- ఎవరూ కావాలో ఆలోచించండి • పనిచేసే వాళ్లను ఆదరించండి
- బీఆర్ఎస్ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్
- గంగాధర మండలంలో ఎన్నికల ప్రచారం

.. 11లో